# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి



7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 10, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

# ముంపు కాలనీలకు.. శాశ్వత పరిష్కారం



- పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్
- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకురావడంతో ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలలో పర్యటించడం జరిగింది. కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ తదితర పరిసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి సమస్యను వివరించి ముంపు సమస్య ప్రాంతంలో చూడడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీకుండా వరద నీరు ప్రవేశించింది అన్నారు. తద్వారా వినూత్న నగర్ గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ పద్మావతి కాలనీలు నీట మునిగేయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చెయ్యడం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ గారు ముంపుకు గురైన కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమస్యను అడిగి తెలుసుకోవడం

వివరాలు 4లో..

## చెల్లికి బిర్యానీ తేవడానికి వెళ్లి, రోడ్డు ప్రమాదంలో అన్న మృతి

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న బైకు, బైకు నడుపుతున్న అభిలాష్ అక్కడికక్కడే మృతి

శంషాబాద్ మండలం మల్కారం వద్ద ఘటన



4లో..

## శంషాబాద్ లో ప్రారంభమైన ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ



3 లో..

-నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన శంషాబాద్ డిసిపి రాజేష్

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నామినేషన్ల ప్రక్రియ

-శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్

శంషాబాద్ మండలంలో 1 జడ్పిటిసి, 9 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు ప్రారంభం

శంషాబాద్ ఎంపీడీవో, అడిషనల్ డిస్టిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ మున్ని

నామినేషన్ సెంటర్కు ఇటు 100 మీటర్ల దూరం వరకు పోలీసుల ఆంక్షలు, భారీ గేట్ల ఏర్పాటు

# ఈనెల 11న 'ఫెర్టిగ్యాన్-25' పేరుతో కాన్ఫరెన్స్

## -హైదరాబాద్‌లో 'సైన్స్ ఫస్ట్ ఫెర్టిలిటీ' కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్న ఫెర్టీ-9

**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** ఫెర్టీ-9, ఇండియన్ ఫెర్టిలిటీ సొసైటీ(ఐఎఫ్ఎస్) భాగస్వామ్యంతో పునరుత్పత్తి వైద్యంపై సైన్స్-ఫస్ట్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫెర్టిగ్యాన్-25 ను నిర్వహించనున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక సమావేశం అక్టోబర్ 11, 12 తేదీలలో హైదరాబాద్‌లోని మారియట్ హెూటల్, కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుందని అన్నారు. కాన్ఫరెన్స్ స్త్రీ జననేంద్రియ నిపుణులను సంతానోత్పత్తి సంభాషణకు కేంద్రబిందువుగా ఉంచే విధంగా రూపొందించ బడిందన్నారు. ఇందులో పాల్గొనేవారికి తాజా శాస్త్రీయ అవగాహన, ఆచరణాత్మక ఫ్రేమ్‌వర్క్‌లు, అలాగే పరిశోధనను రోజువారీ రోగి సంరక్షణకు అనుసంధానించే విధంగా క్రాస్-డిసిప్లినరీ జ్ఞానం అందించ బడుతుందన్నారు. వంధ్యత్వం ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల జంటలను ప్రభావితం చేస్తుందని, మహిళల ఆరోగ్యంలో ప్రధాన ఆందోళనగా మారుతోందన్నారు. మారుతున్న జీవనశైలి, తల్లిదండ్రులుగా మారటంలో ఆలస్యం, పెరుగుతున్న క్లినికల్ సంక్లిష్టతల కారణంగా, గైనకాలజిస్టులు తరచుగా రోగుల కోసం మొదటి పరిచయ కేంద్రంగా నిలుస్తారని తెలిపారు. ఫెర్టిగ్యాన్-25 వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పత్తి వైద్యశాస్త్రం, రోజువారీ క్లినికల్ ప్రాక్టీస్ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని తీర్చడం లక్ష్యంగా పెట్టుకొని, ప్రపంచ నైపుణ్యం, వినూత్న పరిశోధన, ఆచరణాత్మక పరిష్కారాలను అందించే వేదికను అందిస్తుందన్నారు. రెండు రోజుల ఈ కార్యక్రమం వివిధ కీలక అంశాలు, వ్యక్తిగతీకరించిన అండోత్సర్గ ప్రేరణ, పిండం అంచనాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం, ఐవిఫ్ ప్రయోగశాలల్లో తాజా పురోగతులు, సంతానోత్పత్తి సంరక్షణ ఎంపికలు, జన్యు పరీక్షలు, పురుష వంధ్యత్వం, గర్భధారణలో రోగనిరోధక-సంబంధిత సవాళ్లు, ఎండోమెట్రియోసిస్, సంతానోత్పత్తిపై దాని ప్రభావం, పునరావృత ఇంప్లాంటేషన్ వైఫల్యాలు, పిసిఓఎస్ సంబంధిత వంధ్యత్వ సమస్యలు, వైద్య చికిత్సలో చట్టపరమైన అంశాలను కవర్ చేస్తుందన్నారు. ఫెర్టిగ్యాన్-25 భారత దేశంలో స్త్రీ జననేంద్రియ నిపుణులను శక్తివంతం చేస్తూ, సహకారాన్ని ప్రోత్సహించి, సంతానోత్పత్తి సంరక్షణలో కొత్త దిశలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సమావేశం, ప్రపంచ నైపుణ్యం, భారత దేశంలోని ప్రముఖ క్లినికల్ అనుభవాలను ఒకేచోట అందించడం ద్వారా రోగి-కేంద్రీకృత పునరుత్పత్తి వైద్యంలో రోగులు, కుటుంబాలకు ఆవిష్కరణలను అర్థవంతమైన ఫలితాలుగా మార్చే సాక్ష్యాధారిత పరిష్కారాలను అందించడంలో ఫెర్టీ-9 యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆదర్శం రతన్ టాటా

## -తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం

## -పద్మ విభూషణ్ రతన్ టాటా మొదటి వర్ధంతి సందర్భంగా సదస్సు



**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. రతన్ టాటా ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పురుషోత్తం విచ్చేసి ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ.పాట్రిక్, సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఏ.విజయ రాణి, శ్రీదుర్గా సెక్యూరిటీ, మ్యాన్ పవర్ కన్సల్టెంట్ రాష్ట్ర సమన్వయకర్త పవలేయ్ బాలకిషన్, సెంటెన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్ఓడి మహిత దావల లు రతన్ టాటా సేవలు కొనియాడారు. అమెరికా దేశ పర్యటనలో ఉన్న టీసీసీ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ రతన్ టాటా చూపిన బాటను నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని పారిశ్రామిక రంగంలో దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. టీసీసీ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల స్థాయిలో రతన్ టాటా జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు జ్ఞాపకతో బహుమతులు ప్రధానం చేశారు. టిసిసి చీఫ్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, డా.శ్రీకల, జయనబ్ ఫాతిమా, షేక్ సానియా, కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చు కారి సూర్య, జయనబ్ ఫాతిమా, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం

## - పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

## - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకురావడంతో ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలలో పర్యటించడం జరిగింది. కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ తదితర పరిసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి సమస్యను వివరించి ముంపు సమస్య ప్రాంతంలో చూడడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీకుండా వరద నీరు ప్రవేశించింది అన్నారు. తద్వారా వినూత్న నగర్ గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ పద్మావతి కాలనీలు నీట మునిగేయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చెయ్యడం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ గారు ముంపుకు గురైన కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది సంబంధించిన జలమండలి, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం హరిహరపురం కాప్రాయి చెరువు పరిశీలించడం జరిగింది మరియు శివారు ప్రాంతంలో పర్యటించి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు,జలమండలి జి.ఎం మహేందర్, ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ రమేష్ బాబు, డి ఈ దామోదర్ రావు,ఇరిగేషన్ డి ఈ శుక్లజ, జలమండలి డీజీఎం రాజగోపాల్, ఏ ఈ సతీష్, ఇంజనీరింగ్ ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ భవ్య మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులు అడ్డంకులు

## ఉదయమే మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టి హౌస్ అరెస్ట్ చేశారు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)** శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించిందని శంబీపూర్ రాజు తీవ్రంగా స్పందించారు. పెంచిన చార్జీలపై ప్రజలకు జవాబు చెప్పలేని ప్రభుత్వమే ఈ విధమైన అణచివేత చర్యలకు దిగుతోందని వారు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం ప్రజల వాణిని వినిపించేందుకు, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఉద్యమం అని శంబీపూర్ రాజు తెలిపారు. అయినా పోలీసులు చేసిన హౌస్ అరెస్ట్‌తో తాము వెనక్కి తగ్గబోమని, ప్రజా హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# నగరంలో ఇమర్సివ్ స్టోర్ ప్రారంభించిన ఏఎఫ్‌సీ ఫర్నిచర్




**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** మాడ్యులర్, ఎర్గోనామిక్ ఆఫీస్ ఫర్నిచర్‌లో ప్రముఖ సంస్థ ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ తన ఆధునిక స్టోర్‌ను హైదరాబాద్ మహానగరంలో ప్రారంభించినట్లు ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు మానోజ్ తోమర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరంలో ఐఐఐడి హైదరాబాద్ రీజినల్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్టోర్ ప్రారంభం ద్వారా ఏఎఫ్‌సీ దక్షిణ భారత మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే కాకుండా, ఆధునిక, అనుకూలమైన, ప్రజాకేంద్రీకృత వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లకు ప్రాధాన్య భాగస్వామిగా నిలవనుందని తెలిపారు. ఇది కార్పొరేట్ సంస్థలు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, క్లయింట్లు ఏఎఫ్‌సీ యొక్క పూర్తి శ్రేణి మాడ్యులర్ ఫర్నిచర్, ప్రయోగశాలల్లో పరీక్షించిన ఎర్గోనామిక్ కుర్చీలు, సహకార ఫర్నిచర్, వినూత్న వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లను రియల్ టైమ్ సెటప్‌లలో ప్రత్యక్షంగా అనుభవించేలా రూపొందించ బడిందన్నారు.

# డిసెంబర్ 5న 'బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్'ను ప్రారంభించనున్న ఈటీ




**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** ది ఎకనామిక్ టైమ్స్(ఈటి) బ్రాండ్ ఎక్విటీ డిసెంబర్ 5న చెన్నైలో బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్ ను ప్రారంభించబోతున్నట్లు ఈటి వాణిజ్య విభాగ వ్యాపార అధిపతి అమిత్ కుమార్ గుప్తా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఈ ప్రముఖ మార్కెటింగ్ కాన్క్లేవ్ యొక్క మొదటి ప్రాంతీయ ఎడిషన్ కావడం విశేషం అన్నారు. ఈ ప్రారంభ సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్లు, మీడియా ప్లానర్లు, బ్రాండ్ నేతలు పాల్గొని, భారతదేశపు మొత్తం ప్రకటన ఖర్చులో దాదాపు మూడవ వంతు(రూ.50వేల కోట్లు) దోహదపడుతున్న దక్షిణ భారతదేశపు విభిన్నమైన మార్కెట్‌ను ఎలా ఉపయోగించుకోవాలి అనే ముఖ్య అంశంపై చర్చిస్తారని తెలిపారు. బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్-25 ఈవెంట్‌లో సీటీవీ, రిటైల్ మీడియా, ప్రాంతీయ కంటెంట్ స్ట్రాటజీలపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. భారతదేశ ఐటీ, స్టార్టప్ రంగంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, రాష్ట్రాలు ఆర్థికంగా ముందంజలో ఉన్నాయన్నారు.

## చలో బస్ భవన్ నిరసనకు ముందస్తుగా ఎమ్మెల్యే కృష్ణారావుని పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్

**శాంతియుతంగా తమ సమస్యలను విడిపించే హక్కులేదా..?**

**కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఉదాహరణ...ముందస్తు అరెస్టు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఐక్య ప్రయత్నంలో భాగంగా నిర్వహించబోయిన "చలో బస్‌భవన్" కార్యక్రమానికి ముందు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ ఆడ్డుకట్ట అని పేర్కొన్నారు.ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతియుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## వెంకట పాపయ్య నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూపల్లి జనార్దన్ రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ లో పెండింగ్లో ఉన్న డ్రైనేజ్, సీసీ రోడ్ల నిత్మణ పనుల గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీ లో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. కాలనీ వాసులు కోరిన విధంగా కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో నిధులు మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవేందర్, జీవన్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, వెంకటస్వామి గౌడ్, నరసింహులు, మహీందర్ రావు, దయాకర్, బాలాజీ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు టిఎన్ శ్రీనివాస్ హౌస్ అరెస్ట్...



**సికింద్రాబాద్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమాన్ని బోయినపల్లి పోలీసులు అడ్డుకున్నారు,గురువారం ఉదయం బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పోలీస్ ల హౌస్ అరెస్ట్ లతో తాము వెనక్కి తగ్గేది లేదన్నారు,ప్రజా సమస్యల కోసం బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.

# ప్రజా స్వరంగా నిలిచిన జర్నలిస్టు పీట్ల శివకుమార్ బర్త్‌డే సెలబ్రేషన్స్

**సమాజ సత్యాన్ని వెలుగులోకి తెచ్చే కలం పీట్ల శివకుమార్ జన్మదిన వేడుకలు**

**ప్రజల మనసు గెలిచిన రిపోర్టర్ పీట్ల శివకుమార్ జన్మదిన వేడుకలు**

**కలం యోధుడికి జర్నలిస్టుల శుభాకాంక్షలు**

**ఘనంగా పీట్ల శివకుమార్ బర్త్‌డే వేడుకలు**

**సత్యం కోసం సాగుతున్న కలం పీట్ల శివకుమార్ జన్మదినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా**

**ప్రజల గొంతుకగా నిలిచిన జర్నలిస్టు పీట్ల శివకుమార్ బర్త్‌డే వేడుకలు**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ పత్రిక రిపోర్టర్ పీట్ల శివకుమార్ జన్మదిన వేడుకలు గురువారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామంలోని ఏడుపాయల వనదుర్గమ్మ సన్నిధిలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తోటి జర్నలిస్టులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీట్ల శివకుమార్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టులు బాన్సువాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఎర్రం పెంటయ్య గుప్తా, నామమోహన్, కాసాని రంజిత్, జి కామేష్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ "పీట్ల శివకుమార్ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే దృఢమైన జర్నలిస్టుగా గుర్తింపు పొందారు. నిత్య నూతన కథనాలతో పత్రిక ప్రతిష్ఠను పెంచుతూ, ప్రజాసంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడుతున్నారు. ఆయనకు మరిన్ని విజయాలు, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ వేడుకల్లో రవి ముదిరాజ్ తదితరులు పాల్గొని వేడుకను మరింత భక్తి, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు.

# శంషాబాద్ లో ప్రారంభమైన ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ

**-నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన శంషాబాద్ డిసిపి రాజేష్**

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నామినేషన్ల ప్రక్రియ**

**-శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్**

**శంషాబాద్ మండలంలో 1 జడ్పిటిసి, 9 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు ప్రారంభం**

**శంషాబాద్ ఎంపీడీవో, అడిషనల్ డిస్టిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ మున్ని**

**నామినేషన్ సెంటర్కు ఎటు 100 మీటర్ల దూరం వరకు పోలీసుల ఆంక్షలు, భారీ గేట్ల ఏర్పాటు**









**రాజేంద్రనగర్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని 1 జడ్పిటిసి, 9 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేసింది దీనిలో భాగంగా గురువారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. నామినేషన్ సెంటర్కు ఎటు 100 మీటర్ల వరకు పోలీసులు ఆంక్షలు విధించి భారీ గేట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎంపీడీవో, అడిషనల్ డిస్టిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ మున్ని మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో మొత్తం 33,313 ఓట్లు ఉన్నాయని ఇందులో 16,825 మహిళా ఓటరు కాక 16,448 పురుష ఓటర్లు ఉన్నారన్నారు. ఒక జడ్పిటిసి, 9 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు గురువారం ప్రారంభించడం జరిగిందని 9 ఎంపీటీసీ స్థానాలకు గాని మూడు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజర్వేషన్ స్థానాలకు వారికి సంబంధించిన కుల ధృవీకరణ పత్రాలతో ఎంపిటిసి అభ్యర్థి ఎన్నికల రుసుము చెల్లించి నామినేషన్ వేయాలన్నారు. 9, 10, 11 తేదీలలో మూడు రోజులు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎంపిటిసి అభ్యర్థి ఎన్నికల ఖర్చు 1,50,లక్షలు, జెడ్పిటిసి అభ్యర్థి ఎన్నికల ఖర్చు 4 లక్షలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సజావుగా జరిగేందుకు సహకరించాలన్నారు. శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నామినేషన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ సెంటర్ వద్ద ఆర్జీఐఏ సిఐ బాలరాజు తోపాటు 25 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ సెంటర్ కు వెళ్లి ఎందుకు నామినేషన్ వేసే అభ్యర్థి తోపాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ సెంటర్ వద్దకు గుంపులు గుంపులుగా రావద్దని పోలీసులకు ఎన్నికల అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి అమానుషం

**- ఇది సాక్షాతూ భారత రాజ్యాంగంపై దాడి**

**- అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు**



**బాలానగర్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** ఇటీవల భారతదేశం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై సుప్రీం కోర్టులో జరిగిన దాడి ఆందోళన కలిగించే అంశం, తీవ్రంగా ఖండించవలసిన సంఘటన అని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజు అన్నారు. ఈ సంఘటన మరువకముందే హర్యానా రాష్ట్రములో దళిత ఐ.పి.ఎస్ అధికారి ఉన్నతధికారుల వేధింపులను భరించలేక ఆత్మ చేసుకోవడం చాలా విచారకరం. దళితుల పై దాడులు, వేధింపులతో ప్రపంచం లో భారత్ నిజంగానే వెలిగిపోతుంది. న్యాయవ్యవస్థను ప్రతిబింబించే వస్త్రధారణలో ఉన్న న్యాయవాది, కోర్టులో ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసరడం అనేది కేవలం వ్యక్తిపై దాడి కాదు ఇది న్యాయవ్యవస్థ గౌరవం, రాజ్యాంగ పరమాధికారం, ప్రజలకు న్యాయంపై ఉన్న నమ్మకంపై దెబ్బ అని కర్క నాగరాజు అన్నారు. ఇది ఒక్కసారిగా జరిగిన సంఘటన కాదు గవాయ్ షెడ్యూల్డ్ కులానికి చెందినవారు, ఈ అత్యున్నత పదవిని చేపట్టిన రెండవ దళిత వ్యక్తి ఈ నేపథ్యంలో ఈ దాడి వెనుక కుల ఆధారిత ద్వేషం ఉండొచ్చని విషయాన్ని విస్మరించలేం. ఒక న్యాయమూర్తి అది దేశ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై కోర్టు రూమ్ లోనే ఇలాంటి అవమానం ఎదుర్కొనడం, రాజ్యాంగ విలువలను చెరిపేసే మత, కుల విద్వేషాలు ప్రమాదకర ధోరణిని సూచిస్తుంది అని తెలిపారు. ఒక న్యాయవాది తన మతభావాలకు రాజ్యాంగం, న్యాయవ్యవస్థ కంటే ఎక్కువ విలువ ఇవ్వడం అత్యంత ప్రమాదకరం. రాజ్యాంగం ప్రకారం ఎవరి విశ్వాసం, మతం లేదా భావోద్వేగం కూడా చట్టం కన్నా ఎక్కువ కాదు, మతపరమైన సిద్ధాంతాలకి ఎక్కువ విలువ ఉన్నచోట లౌకికత్వం, న్యాయస్వాతంత్ర్యం రెండూ ప్రమాదంలో పడతాయి అని అన్నారు. ఈ ఘటనపై తక్షణ కఠిన చర్యలు అవసరం. ఎస్సీ, ఎస్టి చట్టం, కోర్టు ధిక్కార చట్టం ప్రకారం దర్యాప్తు, భద్రతా లోపాలపై విచారణ, వృత్తినిషేధం వరకు చర్యలు తీసుకోవాలని, దేశ బాహిష్కరణ చేయాలి లేకపోతే ప్రజా స్వామ్యం ప్రమాదం లో పడే అవకాశం వుంది. దళితల పై దాడులు దేశంలో ఎక్కడో ఒక చోట రోజు జరుతున్నాయి. రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టి దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో మరల ఎవరు ఈవిదంగా దాడులకు పాల్పడకుండా చూడాలని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం తరపున కేంద్ర ప్రభుత్వాన్ని, జాతీయ ఎస్సి కమిషన్ ను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడుతుంటే పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణం

**-బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ అధ్యక్షుడు నాగరాజ్**

**పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే తగ్గించాలి**

**-బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్**

**చలో బస్ భవన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులను నార్సింగిలో అరెస్ట్**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలపై పోరాడుతుంటే పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణం అని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజ్ అన్నారు. ఆర్టిసి చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో బస్ బస్ భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో ముందస్తుగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాము యాదవ్ తో పాటు మరి కొంతమంది బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి నర్సింగి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తుగా అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రజాస్వామ్య ని అపహాస్యం చేయడమేనని అన్నారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు అని ప్రగల్భాలు పలికి బస్సులు ఎక్కువ ఏర్పాటు చేయకుండా ఉన్న బస్సులు తగ్గించి మహిళలని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బస్సు చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో మహిళలను మభ్యపెడుతూ పురుష సమాజానికి ఆర్టీసీ టికెట్ ధరను డబల్ చేయడం పురుషులను మోసం చేయడమేనని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆర్టీసీకి 1353 కోట్ల బకాయిలు ఇవ్వకుండా ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే విధంగా ఉద్యోగులను మోసం చేస్తుందని నాగరాజు అన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ పెంచిన చార్జీలు తగ్గించాలని మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో పురుషులకు డబల్ రేటు టికెట్ ధరను పెంచడం ఏమిటని రాముడు యాదవ్ ప్రశ్నించారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించే వరకు పోరాటం ఆగదని మధ్యతరగతి ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయ నివ్వకుండా అక్రమంగా అరెస్టులతో అణిచివేతకు పాల్పడుతున్నదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టులు పోలీస్ స్టేషన్ తరలించి నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాని రవికుమార్, శాంతి నాయక్, చంద్రశేఖర్, సుగుణ స్వర్ణ, దేవి, శ్యాముల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో బస్ భవన్ ధర్నాలో కొమిరి శెట్టి సాయి బాబాను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజా గూడాలో కోమిరి శెట్టి సాయిబాబా ను ఆయన నివాసములో అరెస్టు చేసిన పోలీసులు. కాంగ్రెస్ సర్కార్ పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ పిలుపు ను అడ్డుకునేందుకు గురువారం ఉదయం 05.00 గంటలకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ని ఖాజాగూడ లోని ఆయన నివాసం లో అరెస్ట్ చేసిన పోలీస్ డిపార్ట్మెంట్. అరెస్ట్ చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్టు గురించి తెలిసిన వెంటనే గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులందరూ రాయదుర్గం పోలీస్ స్టేషన్ చేరుకొని సాయిబాబా ని విడుదల చేసే వరకు పోలీస్ స్టేషన్ వద్దే ఉండి సాయిబాబా ని తీసుకెళ్లడం జరిగింది. చెన్నం రాజు, దారుగుపల్లి నరేష్, రాజు ముదిరాజ్, ఆకుల యాదగిరి, రమేష్ గౌడ్, అనిల్ సింగ్, శామ్లెట్ శ్రీనివాస్, అజయ్ గౌడ్ తదితరులు పోలీస్ స్టేషన్ చేరుకోవడం జరిగింది.



## కూకట్ పల్లిలో క్రీడా స్ఫూర్తికై కీలక అడుగు

**డ్రగ్స్ కో హటావో' అమలు దిశగా క్రీడా ప్రోత్సాహంపై దిశానిర్దేశం**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ శివ సేన రెడ్డితో శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వక సమావేశం**



**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో యువతను క్రీడల వైపు మళ్లించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కీలక అడుగు వేశారు. ఈ క్రమంలో మంగళవారం ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ (ఎస్ఏఎటీ) చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ కొత్తకపు శివ సేన రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో క్రీడా కార్యక్రమాలను బలోపేతం చేయడం, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం, అలాగే క్రీడా వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ సమావేశంలో శేరి సతీష్ రెడ్డి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజపుత్, మేకల మైకేల్, రేష్మ, మస్తాన్ రెడ్డి, కిట్టూ, పవన్, శ్రీధర్ చారి, రామక్రిష్ణరెడ్డి, గిరి నాయుడు, రవాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్లికి బిర్యానీ తేవడానికి వెళ్లి, రోడ్డు ప్రమాదంలో అన్న మృతి

**ఆగి ఉన్న డీసీఎం ను ఢీకొన్న బైకు, బైకు నడుపుతున్న అభిలాష్ అక్కడికక్కడే మృతి**

**శంషాబాద్ మండలం మల్కారం వద్ద ఘటన**






**రాజేంద్రనగర్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం ను బైకు ఢీకొని అక్కడికక్కడే ఓ యువకుడు మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం గ్రామ వద్ద చోటుచేసుకుంది శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామానికి చెందిన నీరటి అభిలాష్ (19) తన చెల్లెలుకు తినడానికి బిరియాని తీసుకురావడానికి కవేలిగూడ చౌరస్తాలో ఉన్న హెూటల్కు తన హీరో హెూండా స్పెండర్ (%ూా 28ూాం% 2958) బైకు తీసుకుని కవేలి గూడ చౌరస్తా గ్రామానికి వెళ్లి బిర్యాని తీసుకొని తిరిగి మల్కారం గ్రామానికి వస్తున్న మల్కారం గ్రామ శివారులోని కేబిఆర్ ఫామ్ వద్ద శంషాబాద్ – షాబాద్ ప్రధాన రహదారిపై ఆగి ఉన్న డీసీఎం ను (%ూ 07 ఖదీ% 0362) వాహనాన్ని బైకు పై వెళుతున్న అభిలాష్ డీసీఎం ను వెనకాల నుండి బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డీసీఎం డ్రైవర్ ఫయాజ్ హైమద్ ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుపై డీసీఎం ను ఆపడం వల్లే తన కొడుకు మృతి చెందాడని అతనిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మృతుడి తల్లి నీరటి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

## శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో చోరీ..

### 8తులాల బంగారం,40వేల నగదు అపహరణ





**సికింద్రాబాద్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దతోకట్ట ఉమామహేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని సెయింట్ రీటా పాఠశాల పక్కన ఇంట్లో బుధవారం అర్ధరాత్రి దొంగలు చోరికి పాల్పడ్డారు.బోయినపల్లి ఎస్సై శివశంకర్ తెలిపిన వివరాలు ప్రకారం ఐడిఎల్ కంపెనీ రిటైర్డ్ ఉద్యోగి రామచందర్ విజయలక్ష్మి దంపతులు సోమవారం బంధువుల శుభకార్యానికి వెళ్లి బుధవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చారు.బాధితులు ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం,ఇంట్లో బీరువా పగలగొట్టి ఉండడం గమనించారు.ఆందోళనకు గురైన వారు వెంటనే బోయినపల్లి పోలీసులకు సమాచారం అందించారు.దొంగలు ఇంట్లో ఉన్న 8తులాల బంగారం,40వేల నగదు దొంగిలించినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.దొంగలను గుర్తించేందుకు రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం రంగంలోకి దిగి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.అంతేకాకుండా పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా దొంగలను గుర్తించేందుకు కృషి చేస్తున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి దొంగతనానికి పాల్పడిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## పాఠశాల బస్సులో అగ్నిప్రమాదం..

### త్రుటిలో విద్యార్థులకు తప్పిన ప్రమాదం



**సికింద్రాబాద్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**సికింద్రాబాద్ ఎఓసి సెంటర్ వద్ద గురువారం ఉదయం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అకస్మాత్తుగా పొగలు వచ్చి మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.బస్సు నుండి ఒక్కసారిగా పొగలు రావడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సులో ఉన్న విద్యార్థులను కిందకు దింపడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది.స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది,ఆర్మీ అధికారులు జవాన్లు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడంతో అందరు ఊపిరి ఊపిరి పీల్చుకున్నారు.బస్సులో అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.పాఠశాల బస్సులో రోడ్డుపై మంటలు చెలరేగడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది.విషయం తెలుసుకున్న స్థానిక తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ సర్దార్ నాయక్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆర్మీ జవాన్లతో కలిసి ట్రాఫిక్ క్రమబద్ధీ కరించారు.ఈ మేరకు తిరుమలగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్టోబర్ 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

### సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్




**మొయినాబాద్: అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ఈ మహాసభలను కార్మికులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులు చర్చించి కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు రత్నం అధ్యక్షులు సుధాకర్ ప్రధాన కార్యదర్శి సురేష్ ఉపాధ్యక్షులు ప్రవీణ్, నరసింహ, అంజయ్య రామచందర్ శివ లక్ష్మమ్మ సాలమ్మ లతా తదితరులు పాల్గొన్నారు,

# ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో వృద్ధులకు సమగ్ర ఆరోగ్య సేవలు

**- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐసీఓపీఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా..**

**- ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల కంటి సంరక్షణ విభాగం హెడ్ డాక్టర్ అవినాష్ పతేంగే**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** వృద్ధులకు సమగ్ర ఆరోగ్య సెవలు అందిస్తున్నామని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల కంటి సంరక్షణ విభాగం హెడ్ డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ ఫ్రేమ్‌వర్క్‌ను కంటి సంరక్షణలో అమర్చడం ద్వారా వృద్ధుల సంపూర్ణ ఆరోగ్యాన్ని పరిగణించే విధానాన్ని తీసుకురాగలిగామని పేర్కొన్నారు. మా పాల్ ప్రివెన్షన్ కేంద్రాలు వృద్ధాప్యాన్ని ఎలా అనుసరించాలి అనే దానిపై తిరిగి నిర్వచించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో నాయకత్వం వహిస్తూ.. కల్లం అంజి రెడ్డి క్యాంపస్ (హైదరాబాదు)తో పాటు జీఎంఆర్ వరలక్ష్మీ క్యాంపస్ (విశాఖపట్నం), మిథు తుల్సి చన్‌రాయి క్యాంపస్ (భువనేశ్వర్) కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ (విజయవాడ), రాజశేఖర రెడ్డి క్యాంపస్ (కడప) వృద్ధుల కంటి సంరక్షణ కోసం సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ సులభమైన,నిర్మాణాత్మక సాధనాలను ఉపయోగిస్తూ జ్ఞాపకశక్తి, చలనం, పోషణ, దృష్టి, వినికిడి, డిప్రెషన్‌ను స్క్రీన్ చేసి అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్క్రీనింగ్‌లు జ్ఞాపకశక్తి లోపం, పోషణ లోపం, వినికిడి లోపం, సమతుల్యత సమస్యలు, డిప్రెషన్ వంటి ప్రారంభ రిస్క్‌లను గుర్తించడంలో సహాయపడతున్నాయని తెలిపారు. ముఖ్యంగా బాత్‌రూమ్‌లు, మెట్లపై ఇది జరుగుతుందన్నారు. దీని కోసం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తన వృద్ధుల కంటి సంరక్షణ కేంద్రాలలో ఫాల్ ప్రివెన్షన్ ఎక్స్పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సెంటర్లు ఇంటరాక్టివ్ స్థలాలుగా పని చేస్తాయన్నారు. ఇక్కడ వృద్ధులు, సంరక్షకులు ప్రాక్టికల్ సేఫ్టీ ఫీచర్స్ను అనుభవించవచ్చున్నారు. సురక్షితంగా స్నానం చేయడానికి షవర్ కుర్చీలు, హ్యాండ్ షవర్స్, సమతుల్యత కోసం గ్రాబ్ బార్లు, డ్యుయల్-సైడెడ్ మెట్లు, మెరుగైన దృష్టికి ఎల్‌ఈడీ లైటింగ్, సేఫ్ ఫ్లోరింగ్ కోసం నార్మల్ వెర్సస్ యాంటీ-స్లిప్ టైల్స్, మెట్ల లోతు అవగాహనకు కాంట్రాస్ట్ టేపింగ్, వాకింగ్ స్టిక్స్, రీచర్-గ్రాబర్ టూల్స్ కలవన్నారు. ఈ సెంటర్లు వృద్ధులు, సంరక్షకులను సాధారణ అలవాట్లపై అవగాహన పెంచుతాయన్నారు. నియమిత దృష్టి, వినికిడి తనిఖీలు, రోజువారీ వ్యాయామం, మెరుగైన లైటింగ్, సులభంగా చేరగలిగే ఇంటి డిజైన్ ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫాల్ ప్రివెన్షన్ వారం సందర్భంగా సిబ్బంది, ఆయా కుటుంబాలకు అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించింది. వృద్ధుల వెయిటింగ్ లాంజ్‌లలో కూడా సిరీస్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ సెషన్లలో సమతుల్యత మెరుగుపరచడానికి నియమిత వ్యాయామం ప్రాముఖ్యత, శక్తి కోసం సమతుల్యమైన ఆహారపు అలవాట్లు, ఫిజియోథెరపీ సెషన్, సాధారణ కంటి వ్యాధుల అవగాహన, నియమిత కంటి తనిఖీల ప్రాముఖ్యత, ఇంటరాక్టివ్ గేమ్స్ ఇంట్లో ప్రమాదాలను గుర్తించడం, క్లీటర్-ఫ్రీ, స్థలాలను ప్రోత్సహించడం, పపెట్ షో ద్వారా మొబిలిటీ సమస్యలున్న వృద్ధుల కోసం ఇంట్లో కంటి సంరక్షణ ఆప్షన్లను ప్రదర్శించడం జరుగుతుంది. ఈ సెషన్లు వృద్ధులు, వారి సంరక్షకుల్లో అవగాహన పెంచుతుంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 'ఓల్డర్ పర్సన్స్ డ్రైవింగ్ లోకల్ అండ్ గ్లోబల్ యాక్షన్: అవర్ అస్పిరేషన్స్, అవర్ వెల్ బీయింగ్, అవర్ రైట్స్' అనే థీమ్‌తో అంతర్జాతీయ వృద్ధుల రోజును జరుపుకుంది. ఈ వేడుకలు వృద్ధుల కంటి సంరక్షణ కేంద్రాలలో నిర్వహించబడ్డాయి.వృద్ధులను ఆహ్వానించడం, సామాజిక సంబంధాలను బలోపేతం చేయడం పై దృష్టి పెట్టాయి. ఈరోజు ముఖ్య కార్యక్రమాలు.. వృద్ధ రోగులకు ఆహ్వానం, టీ, కాఫీ, బిస్కెట్లు ద్వారా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం, రోగులు, కుటుంబాలు సెల్ఫీ బూత్ లో ప్రత్యేక జ్ఞాపకాలను పంచుకోవడం, కేక్ కటింగ్, వినోదాత్మక ఆటలు, బహుమతులు, చిన్న మొక్కలను నాటడం ద్వారా వృద్ధుల వృద్ధి, ఆరోగ్యాన్ని సూచిస్తుంది.యునైటెడ్ నేషన్స్ హెల్తీ ఏజింగ్ డికేడ్‌లో.. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల కంటి సంరక్షణ కేంద్రాలు నాలుగు కీలక అంశాలను సమగ్రంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడాలి...బీసీ రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకొద్దు

**- న్యాయబద్ధ హక్కులు సిద్ధించాకే ఎన్నికలకు జరుగాలి**

**- పెండింగ్ లో ఉన్న బిల్లును సాధించుకునేంతవరకు గవర్నర్ పై ఒత్తిడి తేవాలి**

**- హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :**బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడ్డాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ బీసీలకు పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పర్వత సతీష్ కుమార్ మాట్లాడుతూబీసీ రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకొద్దని, పార్టీ పరమైన రిజర్వేషన్లు సైతం మాకొద్దని అన్నారు. మా న్యాయబద్ధ హక్కులు సిద్ధించినాకనే ఎన్నికలకు వెళ్లాలని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని బీసీ సంఘాలకు పిలుపునిస్తున్నామని అన్నారు. గవర్నర్ దగ్గర పెండింగులో ఉన్న బిల్లుకు తక్షణము ఆమోదముద్ర సాధించుకునే దిశలో గవర్నర్ పై ఒత్తిడి పెంచే విధంగా, గవర్నర్ కు ఆదేశాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి పెంచే విధంగా కార్యాచరణ మొదలుపెట్టాలని అన్నారు. గవర్నర్ ఆమోదం ఒక్కటే సరిపోదని, 9వ షెడ్యూలు రక్షణే మన హక్కులను నిలబెట్టగలుగుతుందని, కాబట్టి బీసీ రిజర్వేషన్ బిల్లులకి 9వ షెడ్యూలు రక్షణ కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై, అధికారంలో ఉన్న బిజెపి నాయకులపై ఒత్తిడి పెంచుతూ ఉద్యమ కార్యాచరణ సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. మనకు అన్యాయం ఎక్కడ జరిగిందో అక్కడనే నిలదీయాల్సిన అవసరం ఉన్నదని, భావోద్వేగాల సమయం కాదు అన్నారు.

## డ్రైనేజీ మంచినీటి సౌకర్యాలకు 2కోట్ల నిధులు

**సికింద్రాబాద్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** జి హెచ్ ఎం సి వాటర్ వర్క్స్ ఎండిని వ్యక్తి గతంగా కలిసి ఓల్డ్ బోయినిపల్లి 119డివిజన్ లో డ్రైనేజీ,మంచినీటి సరఫరా సౌకర్యాలకై 2.5 కోట్ల రూపాయల నిధులు మంజూరుకై కృషి చేసినట్లు డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డివిజన్లోని పలు కాలనీల అభివృద్ధి పనులకు మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో నిధులు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. తమకు సహకరించి నిధులు మంజూరుకు ఆమోదం తెలిపిన ఎంపి,జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ ఎండి ఎం డి అశోక్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సత్యమూర్తి,కాసు అశోక్,రమేష్,అరుణ్,రాజు,మల్లేష్,బాలరాజ్ ు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్‌ను అరికడదాం.. ప్రకృతిని రక్షిద్దాం

**-మజీద్ పూర్ ను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి**

**-అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్**



**శామీర్ పేట్, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి)** ప్రజలను చైతన్యపరచి మజీద్ పూర్ ను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. గురువారం శామీర్పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సాంఘీక సేవా) ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్ ను ముఖ్య అతిథిగా అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంఘ సేవ చేయడానికి మజీద్



పూర్ ను ఎంపిక చేసుకుని గ్రామానికి విచ్చేసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్ వాలంటీర్ విద్యార్థినిలను మున్సిపల్ కమీషనర్ అభినందిస్తు టోపిలను అందజేశారు. మున్సిపల్ కమీషనర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుటకై, విచ్చలవిడిగా చెత్త చెదారాన్ని వేయకుండ వాలంటీర్ విద్యార్థులు మజీద్ పూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరుచాలని హితవు పలికారు. ఎంతో గొప్ప సేవాదృక్పదంతో విచ్చేసిన వాలంటీర్ విద్యార్థులు సామాజిక స్పృహ పట్ల గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించి పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా ప్రతి రోజు సాంఘీక సేవా కార్యక్రమాలను చేపడుతు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన వాలంటీర్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట గురుకుల మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, ఆధ్యాపకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరైన పౌష్టికాహారం వల్లే సంపూర్ణమైన ఆరోగ్యం మండల కేంద్రంలో రైతు వేదికలో పోషణ మాసోత్సవాలు పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం



**యాచారం, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి)**: పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అన్నప్రాసన, సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఐరన్ మాత్రలు, విటమిన్ల ప్రాధాన్యత గురించి వివరించారు. విటమిన్ లు లభించే పోషకాహార పదార్థాలు ఏ ఏ వేళలో తీసుకోవాలో సూచించారు. కిశోర బాలికలను గ్రూపుల వారీగా సమన్వయం చేస్తూ వారిని కూడా బలోపేతం అయ్యేలా తయారు చేయాలని సూచించారు. ఆహార పదార్థాల్లో తక్కువ చక్కెర, తక్కువ నూనెలను వినియోగించాలని చెప్పారు. ముఖ్యంగా పిల్లల్లో ఊబకాయ పరిష్కారానికి చెక్కర, నూనెలు తగ్గించుకోవాలన్నారు. రెండేళ్ల పిల్లలకు తల్లి పాలు పట్టించాలన్నారు. “సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణమైన ఆరోగ్యాన్ని సాధిస్తాం, ఆరోగ్యమైన జీవనశైలిని అలవర్చుకుంటాం” అని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ వినీతాదేవి, డాక్టర్ ప్రియాంక, ఏపీఎం రవీంద్ర చారి, సిహెచ్సి సూపర్వైజర్, తల్లులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9 హెల్త్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్’ ప్రారంభం

**-ప్రారంభించిన దర్శకుడు తేజ**

**బంజారాహిల్స్,అక్టోబర్9(ప్రజాజ్యోతి) :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 లో అత్యాధునిక సాంకేతికతతో 9 హెల్త్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను దర్శకుడు తేజ సినీనటి సంతోషిని మరియు శ్రీకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా దర్శకుడు తేజ మాట్లాడుతూ “జై’ సినిమా తరువాత మళ్లీ ఇన్నేళ్లకు సంతోషిని కలిశాను. సంతోషిని మరియు శ్రీకర్ కలిసి పెట్టిన ఈ రిహాబిలిటేషన్ సెంటర్‌ను పెట్టారు. హాస్పిటల్లో చికిత్స అందిస్తారు. కానీ ఆ తరువాత అందించాల్సిన సేవల్ని ఇంట్లో చేయలేం. ఇలాంటి సెంటర్లు చాలా అవసరం’ అని అన్నారు. నటి సంతోషిని మాట్లాడుతూ .. ‘నా భర్త ఆలోచన నుంచి వచ్చిందే ఈ రిహాబిలిటేషన్ సెంటర్. మా ఇంట్లోనే పెద్ద వాళ్లని చివరి రోజుల్లో చూసుకోలేకపోయాం. అందుకే ఇలాంటి రిహాబిలిటేషన్ సెంటర్‌లు ఉంటే బాగుంటుందని మేం ఆలోచించాం. మా ఆలోచనకు డా. శివ, డా. నాగరాజు ప్రాణం పోశారు. 24 గంటలు ఇక్కడ అన్ని రకాల సేవల్ని అందిస్తాం. మా రిహాబ్ సెంటర్‌లో చాలా తక్కువ ధరలకే అన్ని రకాల సేవల్ని అందిస్తున్నామ’ ని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ .. ‘9 హెల్త్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ మల్టీ మాడ్యులర్ అడ్వాన్స్ టెక్నాలజీతో ప్రారంభించాం. వెస్టన్ కంట్రీస్‌లో మాత్రం ఎలాంటి ప్రమాదం జరిగినా,



శారీరకంగా, మానసికంగా దెబ్బ తిన్నా కూడా.. రోగులకు ప్రభుత్వమే అక్కడ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స అందిస్తుంటుంది. మనిషి బాధను తగ్గించేందుకు, పూర్వ స్థితిలోకి తీసుకు వచ్చేందుకు ఈ రిహాబిలిటేషన్ సెంటర్‌లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. స్పీచ్ థెరపీ, స్వాలోయింగ్ థెరపీ, హియరింగ్ అండ్ డిస్పెన్స్, ఫిజియో థెరపీ, న్యూరో ఫిజియో థెరపీ, స్ట్రోక్ ఫిజియో థెరపీ, ఆర్థో ఫిజియో థెరపీ, చెస్ట్ ఫిజియో థెరపీ, జనరల్ ఫిజియో థెరపీ, పీడియాట్రిక్ ఫిజియో థెరపీ, జీరియాట్రిక్ ఫిజియో థెరపీ ఇలా అన్నింటినీ ఇక్కడ అందిస్తామన్నారు.

# చలో బస్ భవన్

**-పెంచిన బస్ చార్జీలు వెంటనే తగ్గించాలి**

**-మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**-ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** పెంచిన బస్ చార్జీలు వెంటనే తగ్గించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చలో బస్ భవన్ కి పిలిపివ్వడంతో అనేక సంఖ్యలో బి ఆర్ ఎస్ నాయకులు బస్సు భవన్ చేరుకున్నారు సామాన్య మానవునిపై బస్ చార్జీలు పెంచడం ఇది సబబు కాదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలలో అభాసుపాలు అయిందని అన్నారు రానున్న రోజులలో బస్సు చార్జీలు తగ్గించకుంటే టీఆర్ఎస్ నాయకత్వంలో మహా ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు అనంతరం వారి అందర్నీ మార్గమధ్యలో అరెస్ట్ చేసిన పోలీసులు. అనంతరం అంబర్ పేట దగ్గర విడుదల చేయగా అనంతరం వారు బస్ భవన్ దగ్గరకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శబరి అయ్యప్ప ఆలయానికి పాదయాత్రగా బయలుదేరిన మహేందర్ యాదవ్

**- 35 రోజులు 1200 కిలోమీటర్లు కాలినడక ప్రయాణం**



**మొయినాబాద్ :అక్టోబర్ 09( ప్రజా జ్యోతి )** కేరళలోని అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు గత రెండు సంవత్సరాలుగా కాలినడక బయలుదేరుతున్న అయ్యప్ప మాలదారులు ఎంతో పుణ్యామత్ములని వారికి అయ్యప్ప స్వామి అనుగ్రహం జీవితాంతం వారి ఆశీస్సులు అండగా ఉంటాయని ప్రముఖ ఆధ్యాత్మిక వేత కేశవ్ గురుస్వామి, పేర్కొన్నారు, కాలినడకన శబరిమలకు వెళ్లడం ఎంతో అభినందనీయమని చెప్పారు,మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన ముదిగొండ మహేందర్ యాదవ్ 18 సార్లు అయ్యప్ప మాల ధరించి కాలినడక గురువారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు పాదయాత్రకు బయలుదేరారు, ఈ సందర్భంగా హిమాయత్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో ఆయనకు శ్రీ శ్రీ శ్రీ ప్రముఖ కేశవ్ గురుస్వామి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టి శబరిమలకు పంపించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని అందులో కాలినడకన శబరికి వెళ్తే మంచి పరిణామం అన్నారు, అయ్యప్ప దీక్ష అంటే జీవితంలో మనిషి ప్రవర్తనను ఎంతో మార్పు చేస్తుంది, ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలని సూచించారు, అయ్యప్ప దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని చెప్పారు, ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ సన్నిధానం గురు స్వామి, నూనె మురళి,నాయకులు మాజీ సర్పంచ్ ముదిగొండ మంజుల రవి యాదవ్, శాంతి యువజన సంఘం అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, బైకని కుమార్ యాదవ్, మాజీ అధ్యక్షులు నవీన్ గౌడ్, బాబు నాయక్, పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు,



## బధ్యానాయక్ తండాలో పోషణ,తల్లిపాల వారోత్సవాలు



**దోమ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం బధ్యా నాయక్ తండాలో తల్లిపాలకు ఉన్న ప్రాధాన్యత గురించి మహిళలకు,గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ జగనమ్మ ముర్రుపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అవగాహన కల్పించారు. శిశువు పెరగడానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని గర్భిణీలకు,స్త్రీలకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పట్లవత్ దేవి,మూడవత్ కవిత,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా కేంద్రాల ఏర్పాటుకోసం దరఖాస్తు చేసుకోవాలి

### -మోమిన్ పేట్ సి ఐ జి వెంకట్



**మోమిన్ పెట్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** దీపావళి పండుగను పుర స్కరిం చకొని బాణాసం చా దుకాణాలు ఏర్పాటు కోసం అనుమతులు తీసుకోవాలి అని మో మిన్ పేట్ సి ఐ జి వెంకట్ అన్నారు. ఆయన మాట్లాడుతూ … .మోమిన్ పేట్, మర్పల్లి, నవాబు పేట్ మండల ప్రజలు ఎవరైనా దీపావళి పండుగను పురస్కరిం చుకొని బాణాసంచా తాత్కాలి క కేంద్రాల ఏర్పాటు అనుమతులకోసం దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. గ్రావ ాలలోని వ్యక్తులు, వ్యాపారులు మరియు సంస్థలు తగిన అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి అని అన్నారు. దరఖాస్తుదారులు క్రింది పత్రాలను దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా జతచేయాలి:అగ్నిమాపక శాఖ అధికారులు జారీ చేసిన ఎన్ ఓ సి ( నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ). ప్రైవేట్ స్థలంలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేస్తే స్థల యజమాని అ నుమతి పత్రం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం. పక్క నిర్మాణాల దగ్గర ఏర్పాటు చేయాలనుకుంటే పక్కవారి అనుమతి పత్రం మ రియు పక్క భవనాల బ్లూ ప్రింట్స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదాలత్ శాఖలో 800/- ప్రభుత్వ ఖజానాకు జమ చేసిన బ్యాంక్ చాలన్ రశీదు. దరఖాస్తులు పూర్తిగా నింపి అక్టోబర్ 16వ తేదీ లోపు జిల్లా కలెక్టర్/జిల్లా మేజిస్ట్రేట్ గారికి సమర్పించాలి. సమర్పి ంచిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం తాత్కాలిక బాణాసంచా నిల్వ మరియు విక్రయ అనుమతులు జారీ చేయబడతాయని, అనుమతులు లేని వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని అన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి



**శామీర్ పేట్, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్పేట మండలం పరిధిలోని జగన్ గూడ తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి పి. రంగ రాష్ట్రస్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగ గురువారం కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ విద్యార్థి రంగాను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 19 ఎస్ జి ఎఫ్ ఐ విభాగంలో రంగారెడ్డి జిల్లా నుండి రాష్ట్రస్థాయి కాబట్టి ఈ పోటీలకు విద్యార్థి రంగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగే కబడ్డీ పోటీల్లో విద్యార్థి పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పి ఎల్ నర్సారెడ్డి, పిడి సురేందర్, పి ఈ టి వెంకటేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడిన పెద్దేముల్ ఎస్టి సెల్ అధ్యకుడు నారాయణ

### -మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం



**తాండూరు అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:-** కాంగ్రెస్ పార్టీలో గిరిజనులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నారాయణ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం గిరిజన తాండలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం లేదన్నారు. పెద్దేముల్ మండలం ఎర్రగడ్డ తాండలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరయ్యారు. మారుమూల గిరిజన తాండలను సైతం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎంతోమంది గిరి జనులకు ప్రాతినిధ్యం కల్పించిం దని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సూచించారు. బిఆర్ ఎస్ పార్టీలో చేరిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు నారాయణ, శంకర్, గోపాల్ చవాన్, మోహన్ సింగ్, జగన్, లక్ష్మణ్, రాములకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# బిసి లకు రేవంత్ రెడ్డి ఘరానా మోసం

### - స్థానిక ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేక కపట నాటకాలు

### - జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):** చెల్లదని తెలిసి ప్రజలను మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో తెచ్చి తన అనుచరులతో కోర్టులో కేసు వేయించారని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బీసి రిజర్వేషన్ల పైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూటకో మాట మాట్లాడారని కోర్టు లో స్టే వచ్చేలా రహస్య మంతనాలు చేసి, డ్రామాల మీద డ్రామాలు ఆడి ఎట్టకేలకు తాము అనుకున్నట్టుగానే బీసీలను మోసం చేశారని అన్నారు. ఒకసారి కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటూ హడావుడి చేశారు. మరోసారి పార్టీపరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తున్నామని ఇలా పూటకో మాటతో ఇన్నాళ్లు కాలయాపన చేసారని, అసాధ్యమని తెలిసినా మాటల గారడీ చేసారన్నారు. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం రేవంత్ రెడ్డి కి లేదని అందుకే ఇన్ని డ్రామాలకు పూనుకుని ప్రజల, నాయకుల విలువైన సమయాన్ని వృధా చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి కపట నాటకాలతో ఇన్నాళ్లు బిసి లను మోసం చేసినందుకు వారి ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.

# రోడ్డు వెడల్పులో హెచ్చుతగ్గులు ఎందుకు

### -రాజకీయ బలంతో కొందరికి మేలు!

### -బిజెపి నాయకుల విమర్శలు



**తాండూరు అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :-** నేషనల్ హైవే 167 ఎన్ రోడ్డు విస్తీర్ణంలో భాగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణంలో హెచ్చుతగ్గులు ఎందుకు చేశారని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో సంబంధిత కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని సెంట్ మార్క్స్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు గల రోడ్డు డివైడర్ కి ఇరువైపులా కొలతలు తీయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. రోడ్డును రెండు భాగాలుగా విభజిస్తే ఇరువైపులా కూడా 50 అడుగులు తగ్గకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి కానీ కాంట్రాక్టర్ రాజకీయ నాయకులకు తలొగ్గి ఇష్టానుసారంగా నిర్మాణం చేశారని చెప్పారు. రోడ్డు వెడల్పులో భాగంగా రాజకీయ ప్రాబల్యం ఉన్న వ్యాపారస్తులకు చెందిన స్థలల వద్ద 33, 35, 38, 40, 42, 45, 48 అడుగుల వ్యత్యాసం ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. దాదాపుగా 40 ప్రాంతాలలో కొలతలు తీయగా పై విధంగా నిర్మాణం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని తాండూరు పట్టణ ప్రజల పక్షాన మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రోడ్డు వెడల్పు లో భాగంగా అన్ని ప్రాంతాలలో కూడా ఒకే విధంగా సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తాండూరు పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం, ప్రధాన కార్యదర్శులు మిట్టి శ్రీనివాస్, మంతటి రాజు, ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, ప్రహ్లాద్, జాదవ్, అంతారం కిరణ్ కార్యదర్శులు రాంచందర్, చాకలి బిచ్చప్ప,కృష్ణ కుమార్, ప్రభాకర్ గౌడ్, తదితరులు ఉన్నారు



# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):** నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం నవాబు పేట, మోమిన్ పేట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… స్థానిక ఎన్నికల సందర్భంగా రెండు విడతలుగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 11 మండలాల్లో జడ్పిటిసి, 115 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీటీసీ నామినేషన్లు వేసే క్రమంలో ఏవైనా సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సిబ్బందిని కూడా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో నిర్వహించే స్థానిక ఎన్నికలకు 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు గడువు ఉందని ఆయన తెలిపారు. జెడ్పిసి, ఎంపిటిసి నామినేషన్ల రిటర్నింగ్ అధికారుల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియను సందర్శించినప్పుడు మోమిన్ పేట రిటర్నింగ్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### -ప్రభుత్వ నెంబర్ 1 ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

### -డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన షీటీమ్ ప్రతినిధులు

**తాండూరు అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :-** మొబైల్ వాడకం ద్వారా సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని షి టీమ్ ఇంచార్జ్ శేఖర్, తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పలత విద్యార్థులకు సూచించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని నంబర్ 1 ఉన్నత పాఠశాల ప్రాంగణంలో షీ టీమ్ ఇంచార్జి శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూరు పట్టణ ఎస్సై పుష్పలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డ్రగ్స్ మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు,, సైబర్ నేరలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో బాలికలకు రక్షణ కల్పించడం కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా షి టీమ్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఏ విధమైన ఇబ్బందికర మైనటువంటి సమయంలో షి టీమ్ సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్ ప్రి నంబర్ 100,181ల కు సమాచారం ఇవ్వడంతో తక్షణ సహాయం పొందుతారు అన్నారు. అదేవిదంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మొబైల్ ఫోన్ వాడకం వంటివి చేయడంతో ప్రొఫైల్ ఫోటో లు సేకరించి అట్టి ఫొటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉందన్నారు. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యల పట్ల అవగాహన కల్పించారు. అంతే కాకుండా ప్రయాణం చేసేటప్పుడు కూడ గుర్తు తెలియని ఆకతాయిల వేధింపులు వంటివి గుర్తిస్తే ముందుగానే పైన తెలిపిన టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో షీటీమ్ ప్రతినిధులు, స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.